క్లుప్తంగా

ఆర్టీఓ అధికారుల తనిఖీలు

తుర్కపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆర్టీఓ అధికారులు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో టాక్స్ బకాయిలు, ఫిట్నెస్, లైసెన్స్ లేకుండా తిరుగుతున్న తొమ్మిది వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా

భువనగిరి : ఇందిరమ్మ ఇళ్ల స్థలాల పట్టాలున్న వారిలో అర్హులైన పేద, మధ్య తరగతి వారికి సర్వే నంబర్ 107లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఇన్‌చార్జ్ మాజీ చైర్మన్ కోల్పుల కమలాకర్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జహంగీర్, యాదగిరి, ఉపేందర్,కోటయ్య, సత్యనారాయణ, బాలమణి, శోభ,మంజుల, నిర్మల,కృష్ణవేణి పాల్గొన్నారు.

స్వరాజ్య పాదయాత్రను జయప్రదం చేయాలి

భూదాన్‌పోచంపల్లి : రాజ్యాధికారమే ధ్యేయంగా సాగుతున్న స్వరాజ్య పాదయాత్రను జయప్రదం చేయాలని దళితశక్తి ప్రోగ్రామ్ జిల్లా ఉపాధ్యక్షుడు జోగు నర్సింగ్ మహారాజ్ అన్నారు. మంగళవారం స్వరాజ్య పాదయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు సంజీవ్, జిల్లా కార్యదర్శి శాంతికుమార్, సాయికుమార్, సాయికిరణ్, శ్రీకాంత్, నరేందర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతా : మాణిక్ రెడ్డి

బొమ్మలరామారం: తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతానని హైదరాబాద్, మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టీఎస్‌యూ టీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మాణిక్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, సిల్వేరు మహేష్, మల్లేషం, జీ.వీ రమణారావు, గంగరాజు సిద్దులు పాల్గొన్నారు.

కాసం ప్రభాకర్‌ను గెలిపించాలని ప్రచారం

భువనగిరి : హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కాసం ప్రభాకర్‌ను గెలిపించాలని కోరతూ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మీనాక్షి, వెంకటరమణ, పాశం కృష్ణమూర్తి, శ్రవణ్ కుమార్, పీఎల్ఎన్ చారి, మంగమ్మ, ప్రతిభ, అశోక్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో సంబరాలు

భువనగిరిటౌన్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రైతు బజార్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల శివ, సందేల రాజేష్, ఈర్ల రాహుల్, ఉదయ్, రాహుల్, ఉదయ్, కార్తిక్, నేహాల్, రమణ, సాయి, ప్రభాస్, మహేష్, శరత్ తదితరులు ఉన్నారు.

వైద్య విద్యార్థిని ప్రీతికి నివాళి

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామంలో వైద్య విద్యార్థిని ప్రీతి మృతి సంతాపం తెలుపుతు పలువురు యువకులు మంగళవారం ఆమె చిత్రపటం వద్ద కొవ్వొత్తులు వెలిగించి మౌనం పాటించారు. కార్యక్రమంలో దేవేందర్, సతీష్, సతీష్, మహేష్, రాఖీ, మత్స్యగిరి, చింటు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కలకుంట్ల లోకేష్, సుంకర విక్రమ్, జావేద్, భాస్కర్, మక్బుద్, బాబా, శ్రీనివాస్, ప్రభు, గణేష్ పాల్గొన్నారు.

వలిగొండ: ప్రీతిమృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సాయికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు మేలు

భువనగిరి : ఆయుష్మాన్ భారత్‌తో పేదలకు మేలు జరుగుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నీలం రమేష్, కౌన్సిలర్ జనగాం కవితానర్సింహ చారి అన్నారు. మంగళవారం 13 వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ భారత్ పథకంలో పేర్లు నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర సబిత, ఆర్‌పీ కట్ట ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే మండలంలోని వడపర్తి పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రధాన మంత్రి జన ఆరోగ్య యోజన కార్యక్రమాన్ని సర్పంచ్ కృష్ణారెడ్డి ప్రారంభించారు.

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో మంగళవారం ఆయుష్మాన్ భారత్ పథకంలో పేరు నమోదు చేసుకునే కార్యక్రమాన్ని కౌన్సిలర్ సుర్కంటి జ్యోతి, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వెంకటేశం, రవి, అయిలయ్య, చంద్రయ్య, నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

భువనగిరి : పట్టణంలోని బీచ్‌మహల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్‌ను రోటరీ క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కాచరాజు జయప్రకాష్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పట్టణంలోని దేదీప్య హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేషగిరిరావు, డైరెక్టర్ రంగారావు, వైస్ ప్రిన్సిపల్ రూప, రమ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా సర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులచే తయారు చేసిన సైన్స్ ప్రయోగాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ వంగూరి పాండు, స్వాతి, ప్రిన్సిపల్ విశ్వనాథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని మాంటిసోరి పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథగౌడ్, ప్రిన్సిపాల్ కమల హాసన్, సంతోష్, నర్సింహులు, బాబు, వెంకటేష్, సురేష్, హరిబాబు, జయ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని ట్రినిటీ, కృష్ణవేణి, గ్రీన్‌గ్రోవ్, గౌతమ్, కొయ్యలగూడెం గ్రామంలోని ప్రగతి స్కూల్‌లలో మంగళవారం జాతీయ సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించారు. కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్‌లు ఉజ్జిని మంజుల, కేవీటీ.కృష్ణారావు, గుత్తా గోపాల్‌రెడ్డి, గుత్తా కవిత, వీణ, చిందం గణేశ్వర్, శ్రీలేఖ, ఎస్‌డి.సయ్యద్, గాంధీగ్లోబల్ ట్రస్ట్ అధ్యక్షుడు యానాల ప్రభాకర్‌రెడ్డి, మురళి పాల్గొన్నారు. పట్టణ కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. డ్రాయింగ్‌తో పాటు వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టీజేఎఫ్ అధ్యక్షుడు పల్లె రవికుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ భవాని, మురళి, జంగయ్య, ప్రకాష్ పాల్గొన్నారు.


చౌటుప్పల్ : విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు తిలకిస్తున్న ఉపాధ్యాయులు


మోత్కూరు : వైజ్ఞానిక ప్రదర్శనలు తిలకిస్తున్న ఉపాధ్యాయులు

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, భాగ్యలక్ష్మి, మెర్సిగ్రేసి, స్వప్న, జగన్, రవి, మహేష్, సతీష్ పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ మనుగడ

మోటకొండూరు : సైన్స్‌తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని జెడ్పీ హైస్కూల్ హెడ్‌మాస్టర్ కె.రఘురామ్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలో బాలికల గురుకుల పాఠశాల, జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ భూమండ్ల రవీందర్, ఆచంట భాగ్యశ్రీ, సత్యనారయణ, సుల్తానా బేగం, దానయ్య, ప్రభాకర్ రెడ్డి,కృష్ణయ్య, సంగు శ్రీను, అఫ్జలున్నీస, ఆండాళ్, విశ్వరూపం, పురుషోత్తం, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రూప, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి విజయరావు, పాఠశాల డైరెక్టర్ బాలరాజు, ప్రధానోపాధ్యాయులు అబ్రహం, అనుష్, మను, రమేష్, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

రామన్నపేట : విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సీఐ చింతా మోతీరాం, సర్పంచ్ గోదాసు శిరీష అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యాదయ్య, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, మధు పాఠశాల కరస్పాండెంట్ నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జేవీఎస్ఎస్ మణి, ఉపాధ్యాయులు మురళీ, రశీద్, నరేష్, శ్యాం, మహాలక్ష్మి, అస్మా, సుమయా ఉన్నారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

మోత్కూరు : విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో, సాయి చైతన్య, ఎస్సీ బాలుర గురుకుల పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆకుల భిక్షమయ్య, సాయి చైతన్య పాఠశాల కరస్పాండెంట్ బి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ బి.కవిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానమే

రామన్నపేట : చట్టం దృష్టిలో అందరూ సమానమేనని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అక్కెనపల్లి నగేష్‌కుమార్ అన్నారు. మంగళవారం కక్కిరేణి గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమశాఖ అధికారి సుధాకర్, బాబు, సైదులు, గంగమ్మ, యాదయ్య, రాములు, సాయి, గణేష్, మహేష్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల శ్రీవాణివెంకటేశ్, ఆర్ఐ జహంగీర్, ఉపసర్పంచ్ గోపిమనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని మహాదేవ్‌పురంలో మంగళవారం పౌర హక్కుల సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, సర్పంచ్ వేణుగోపాల్, ఉప సర్పంచ్ అనిత పాల్గొన్నారు.


రామన్నపేట : కక్కిరేణి గ్రామసభలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామంలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ వెంకట్‌రెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారిణి శైలజ, సర్పంచ్ దోటి కుమార్‌యాదవ్, ఉపసర్పంచ్ శ్రీను, పంచాయతీ కార్యదర్శి మాధురి పాల్గొన్నారు.

కనులపండువగా లక్ష పుష్పార్చన


పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత, శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. ఉదయం హోమం, బలిహరణం, సాయంత్రం తిరువీధి ఉత్సవం చేశారు. వేడుకల్లో జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, దేవాలయ నిర్మాణ ధర్మకర్తలు, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పగిళ్ల సుధాకర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పగిళ్ల రాంరెడ్డి, కోట అభిలాష్‌రెడ్డి, శ్రీజరెడ్డి, కోట సత్తిరెడ్డి, లింగస్వామి, సభ్యులు కోట చంద్రారెడ్డి, నర్సిరెడ్డి, అజిత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జన్‌రెడ్డి, అర్చకుడు వంశీకృష్ణమాచార్యులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణ మహోత్సవం

చౌటుప్పల్ : మండల పరిధిలోని పంతంగి గ్రామంలోని శనిగలగుట్ట దేవాలయంలో మంగళవారం శ్రీలక్ష్మీనర్సింహ స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగ నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ బాతరాజు సత్యం, ఉపసర్పంచ్ బోయ లింగస్వామి పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాల కరపత్రాలు విడుదల

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో ని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాలను మంగళవారం ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కారుపోతుల వెంకన్న, సూదగాని కిష్టయ్య, బుర్ర యాదయ్య, తొట్ల యాదగిరి, బుర్ర నర్సయ్య, మొరిగాల రాజయ్య, ఉయ్యాల అంజయ్య, బయ్యని రాజు, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు టైలర్ల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరి : ప్రభుత్వాలు టైలర్ల సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని మై ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చల్లగురుగుల రఘుబాబు అన్నారు. ప ట్టణంలోని అర్బన్‌కాలనీలోని దర్జీ భవనంలో మంగళవారం ప్రపంచ టైలర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెడీమేడ్ విధానం వాడుకంలోకి రావడంతో టైలర్స్ జీవన విధానం ఇబ్బందికరంగా మారిందన్నారు. అనంతరం పలువురు టైలర్స్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోత్నక్ భాస్కర్, రంగ శ్యామ్‌గౌడ్, అమృతం, మల్లికార్జున్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో టైలర్స్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కొంగరి కనకయ్య, సంఘమేశ్వర్ శంకరయ్య, కృష్ణ, పరమేష్, దశరథ, భూమేష్, యాదిరెడ్డి, శంకర్, యాదగిరి, గణేష్, వెంకన్న, స్వామి, భాస్కర్, రవి ఉన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో టైలర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం టైలర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కుట్టుమిషన్ కనుగొన్న శాస్త్రవేత్త విలియమ్స్ ఓవే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.


భువనగిరి : టైలర్లను సన్మానిస్తున్న రఘుబాబు

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు జిల్లా రవి, జిల్లా వేణు, కనకసేనా, సత్యం, చంద్రయ్య, నర్సయ్య, నర్సయ్య, యాదగిరి, అంజయ్య, మహేశ్వరం వెంకటయ్య, ఈశ్వరయ్య, రాజయ్య, ఎల్లయ్య, హన్మంతు, రమేష్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. అనంతరం ఎలియస్ హోవే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బ నర్సింహ, రామకృష్ణ, శ్రీనివాస్, ఆరీఫుల్లా, రసూల్, సిరిమల్ల పరమేశ్, మహేశ్, యాదగిరి, దయాకర్, రవి, బాలయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

వలిగొండ : మండలంలోని నాగారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణానికి రూ. 20 లక్షలు నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం స్థానిక బీఆర్ఎస్ నాయకులు మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మొగుళ్ల శ్రీనివాస్, నాగార్జున, సలీం, ఎల్లంకి స్వామి, చందు, బాబు, సాలయ్య, శ్రీనివాస్, సత్తయ్య పాల్గొన్నారు.

వీఆర్ఏ మృతికి సంతాపం

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామ వీఆర్ఏ రత్నం స్వామి(50) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ వీరాబాయి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు కొమ్ము ఊషయ్య తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. వీఆర్ఏ స్వామి మృతి పట్ల స్థానిక సర్పంచ్ సామ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ బత్తుల మాధవీశ్రీశైలం గౌడ్, ఉపసర్పంచ్ కాటంరాజు, వీఆర్ఏలు షరీఫ్, అక్బర్, జంగయ్య సంతాపం తెలిపారు.

సీపీఐ నాయకుడు లింగయ్యకు నివాళి

సంస్థాన్ నారాయణపురం: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ మండల కార్యదర్శి కె.లింగయ్య (65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు సందర్శించి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నల్లగొండ, యాద్రాద్రి జిల్లా సీపీఐ కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు, జక్కలి ఐలయ్యయాదవ్, అశోక్, రాజయ్య, నర్సింహ, భాస్కర్, సంజీవ, కరెంటోత్ భిక్షపతినాయక్ ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని దత్తప్పగూడెం గ్రామ పంచాయతీ వార్డు సభ్యురాలు ముక్కెర్ల బుచ్చమ్మ భర్త యాదయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం యాదయ్య మృత దేహాన్ని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అదేవిధంగా ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి రూ.2 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సాజిద్‌పాషా, ఉప సర్పంచ్ జోజప్ప, సోమయ్య, యాదగిరి, అంజిరెడ్డి, గంధమల్లు, రవి పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించాలి

మోత్కూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న సబ్సిడీ బియ్యాన్ని కొనసాగించా లని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. సబ్సిడీ బియ్యాన్ని రద్దు చేస్తే పేదల కడుపు కొట్టడమే అవుతుందన్నారు.

లైటింగ్ ఏర్పాటు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని అన్ని మసీదులు, ఖబ్రస్థాన్‌లలతో లైటింగ్, శానిటేషన్ ఏర్పాట్లు చేయాలని కోరుతూ వక్ఫ్ బోర్డు మాజీ సభ్యుడు మహ్మద్ షరీఫ్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

రిజర్వేషన్ కౌంటర్ ప్రారంభించాలని..

బీబీనగర్: బీబీనగర్‌లోని రైల్వే స్టేషన్‌లో టికెట్ రిజర్వేషన్ కౌంటర్‌ను ప్రారంభించాలని కోరుతూ కొండమడుగు గ్రామానికి చెందిన ఎస్ఎంసీ చైర్మన్ రాజమల్లేష్ మంగళవారం రైల్వే డీఆర్ఎం ఆద్యాకు మార్‌గుప్తాకు వినతి పత్రం అందజేశారు.

భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

బీబీనగర్: మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవన నిర్మాణానికి మంగళవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ రూ. లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆంజనేయులు, సత్తిరెడ్డి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాగులో నూతన పద్ధతులు పాటించాలి

ఆత్మకూరు(ఎం): వ్యవసాయంలో నూతన పద్ధతులు పాటించాలని ఏఓ ఎస్. శిల్ప అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వరిలో చీడ పీడల నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సీహెచ్ మనీష తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలి

చౌటుప్పల్ : ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించాలని పాఠశాల ప్రిన్సిపల్ సీహెచ్.ధనేశ్వర్ అన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధించాలని కోరుతూ స్థానిక గౌతమ్ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీలేఖ, ఉపాధ్యాయులు జిలాని, అక్షిత, మాలతి, సతీష్, రంగయ్య, మమత, నవిత, సరోజ, అశ్విని, శాలిని, రాజకుమారి పాల్గొన్నారు.

ట్రై సైకిల్ బహూకరణ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామానికి చెందిన కత్తుల భిక్షపతికి మంగళవారం సర్వేల్ గురుకుల పూర్వ విద్యార్థి తూముల ఆనంద్ సమకూర్చిన ట్రై సైకిల్‌ను స్థానిక నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బూస శ్రీనివాస్, నందగిరి జగత్‌కుమార్ పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

బీబీనగర్: ఈ నెల 1,2,3వ తేదీల్లో చేపట్టిన అంగన్‌వాడీల సమ్మెకు సంబంధించి కరపత్రాలను సీఐటీయూ నాయకులు మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, శ్రీనివాస్, సుశీల, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, హేమలత, మనోహర, కవిత, సునిత పాల్గొన్నారు.

రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

వలిగొండ : రాష్ట్రంలో కుటుంబపాలనకు చరమగీతం పాడాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస – బీజేపీ భరోసా కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దారిమళ్లిస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారన్నారు. మాయ మాటలతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్ సుందర్ రావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి, పాశం భాస్కర్, నార్ల నర్సింగ రావు, సీఎన్ రెడ్డి, పనుమటి జగన్మోహన్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, దంతూరు సత్తయ్య, కనతాల అశో రెడ్డి, రాచకొండ కృష్ణ, శ్రీరాములు ,శ్రీనివాస్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

తెలంగాణాలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

యాదగిరిగుట్ట: తెలంగాణాలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణ పరిధిలోని యాదగిరిపల్లిలో జరిగిన బీజేపీ కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న బీఆర్ఎస్ సర్కార్‌పై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. నిత్యం ప్రజలను మోసం చేసుకుంటూ సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారన్నారు. రాచకొండ జానకిరాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భువనగిరి శ్యాం సుందర్, బూత్ అధ్యక్షుడు ఎరుకల చైతన్య, ఆకుల చంద్రమౌళి యాదవ్, సత్యం, తాళ్ల భాస్కర్‌రెడ్డి, రంగ సత్యనారాయణ, గౌలికార్ జవహర్‌లాల్, నగేష్ పాల్గొన్నారు.


తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న పడాల శ్రీనివాస్

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యం

రాజాపేట : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్రనాయకులు దాసరి మల్లేశం, సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా గోస-బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ ముగింపు సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గంధమల్ల ప్రాజెక్టు చేపట్టి సాగునీరు అందించాలన్నారు. శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ చల్మలపల్లి లక్ష్మణ్ అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, ఎంపీటీసీ రాజు, శ్రీనివాస్‌రెడ్డి, కామిటికారి కృష్ణ, మేకల రమేష్, బూర్గు శేఖర్‌రెడ్డి, శ్రీద్దేశ్వర్, వేణు, వినోద్, మధు, మహేష్ గౌడ్, నర్సింహులు పాల్గొన్నారు.

గుండాల : తెలంగాణలో బాగుపడింది కేసీఆర్ కుటుంబమే తప్పా ప్రజలకు ఒరిగిందేమి లేదని బీజేపీ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రజా గోస-బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే సబ్బండ వర్గాలు బాగుపడతాయన్నారు. పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు 3 ఎకరాల భూమి, లక్ష రూపాయల రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, సర్పంచ్ రావుల మల్లేష్, కుమారస్వామి, రుద్రయ్య, రమేష్, నర్సింహ, విజయ్‌రెడ్డి, అంబదాస్, వివాకర్‌రెడ్డి, పద్మ, శ్రీను పాల్గొన్నారు.


వలిగొండ : కార్నర్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి


తుర్కపల్లి : బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బాబుల్ నాయక్ తండా, మోతిరాం తండా, పల్లెపహాడ్, సంగ్య తండా, చిన్న లక్ష్మాపూర్, రాంపూర్, కొండాపూర్, దయ్యం బండాలో మంగళవారం నిర్వహించిన కార్నర్ సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారయణ, రాజు గౌడ్, నరేందర్ నాయక్, శత్రు నాయక్, సురేష్, రాజేష్ నాయక్,గౌరినాథ్, చిన్న గురువయ్య, అడివయ్య, బొల్లు నర్సింహులు, పులి బాలేష్, వీరు నాయక్, పలువురు సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుకు ‘యాదాద్రి’ అనుకూలం

మోత్కూరు : యాదాద్రి భువనగిరి జిల్లా ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరు మండలంలోని దత్తప్పగూడెం క్లస్టర్ రైతువేదికలో ఆయిల్ పామ్ సాగులోని వివిధ అంశాలపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగు లాభదాయకమైన పంట అని తెలిపారు. డ్రిప్ సిస్టమ్ ఎస్సీ, ఎస్టీ రైతాంగానికి వంద శాతం సబ్సిడీపై బీసీ, ఓసీ రైతులకు, 5 ఎకరాల లోపు రైతులకు 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాల పైబడిన ఓసీ రైతులకు 80 శాతం సబ్సిడీ ద్వారా మొదటి నాలుగు సంవత్సరాలకు గాను మెయింటనెన్స్ కోసం, అంతర పంటల సాగు కోసం ఎకరానికి రూ.4200 సంవత్సరానికి అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఆలేరు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అన్ని రకాల పంటల్లో జీవన ఎరువులు విస్తృతంగా వాడాలని, యూరియాను ఒకేసారి కాకుండా విడతల వారీగా వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఆకవరం లక్ష్మణాచారి, ఏఈఓ సైదులు, ఆయిల్‌ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ మమత, ఉప సర్పంచ్ జోజప్ప, గ్రామ రైతు బంధు కోఆర్డినేటర్ ఎలుగు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏడీ వెంకటేశ్వరరావు, చిత్రంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి


‘ఇసుక మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా తుంగతుర్తి’


మాట్లాడుతున్న ఏపూరి సోమన్న

అడ్డగూడూరు : తుంగతుర్తి నియోజకవర్గం ఇసుక మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏపూరి సోమన్న అన్నారు. మంగళవారం మండలంలోని ఛౌల్ల రామారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం గూడెంల్లి కిష్టయ్యకు మృతి దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో పరమేష్, అనుదీప్, రాము మల్లేష్, దిలీప్, ప్రశాంత్ ప్రేమ్ పాల్గొన్నారు.

రిటైర్మెంట్ రోజు అధికారిక వాహనంలో ఇంటికి..

భువనగిరిటౌన్: భువనగిరి మున్సిపాలిటీలో వాటర్ లైన్‌మెన్‌గా పనిచేస్తున్న బుచ్చాల లక్ష్మయ్య మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో లక్ష్మయ్యను మున్సిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి పూలమాలలు, శాలువాతో సన్మానించారు. అనంతరం తన అధికారిక వాహనంలో కమిషనర్ లక్ష్మయ్యని ఇంటికి పంపించారు. కార్యక్రమంలో ఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.


అధికారిక వాహనంలో లక్ష్మయ్యను ఇంటికి పంపిస్తున్న మున్సిపల్ అధికారులు

డ్రై డేగా పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలని తెలంగాణ మలేరియా విభాగం మల్టిజోన్-2 అసిస్టెంట్ డైరెక్టర్ విజయకుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్ నగర్ కాలనీలో జాతీయ వాహకాల ద్వారా సంక్రమించే వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప లు ఇళ్లను సందర్శించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అధికారులు మధుమో హన్, రాజు, అశోక్, వైద్యసిబ్బంది లత, జానకి, మమత, సువర్ణ, నర్సమ్మ, మమత పాల్గొన్నారు.

స్వపరిపాలన దినోత్సవం


స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

వలిగొండ : మండలంలోని వెల్వర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాధానోపాధ్యాయులు శ్రీపాద రమేష్, ఉపాధ్యాయురాలు శోభ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామ ఎరుకల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి రాములు, జిల్లా అధ్యక్షుడు కు తాడి సరేశ్, ప్రధాన కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా కుతాడి యాదగిరి, ప్రధానకార్యదర్శిగా వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా సురేశ్, కార్యదర్శిగా రాహుల్, కోశాధికారిగా సంతోష్, గౌరవ అధ్యక్షునిగా కుతాడి నందం, డైరెక్టర్లుగా ముత్యాలు, అంజయ్య, మహేశ్, భాస్కర్ ఎన్నికయ్యారు.